తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
17 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

# కార్పొరేషన్ లో అవినీతి జరగకుండా విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేస్తాం

- ○చిన్న అవినీతి జరిగినా బిజెపిని విడిచి పెట్టే ప్రసక్తే లేదు..
- ○కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా..
- ○అవినీతికి పాల్పడ్డ వారే మేయర్, డిప్యూటీ మేయర్ గా ఎన్నికయ్యారు..
- ○కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..



**కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 16 (జనంసాక్షి):** కరీంనగర్ నగర పాలకసంస్థలో కొత్తగా ఏర్పడిన బిజెపి పాలకవర్గం ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేసేందుకు ఒక ప్రత్యేక నిఘా వ్యవస్థ విజిలెన్స్ సెల్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన కార్పొరేటర్ మేయర్ గా, మేయర్ గా పని చేస్తున్న వ్యక్తి డిప్యూటీ మేయర్ గా ఎన్నిక కావడం పట్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో కలిసి వెలిచాల రాజేందర్ రావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ... మున్సిపల్ కార్పొరేషన్ లో చిన్న అవినీతి జరిగినా విడిచిపెట్టే ప్రసక్తి లేదని ప్రతి డివిజన్లో జరిగే అభివృద్ధి పనులు, బిల్డింగ్ పర్మిషన్లు, ఇతరత్రా పనులపై పర్యవేక్షణకు ప్రత్యేక విజిలెన్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి పని ప్రతి పేమెంటు మానిటరింగ్ చేసి నాణ్యత పరిశీలించి ప్రభుత్వం బిల్లులు చెల్లించేలా కృషి చేస్తామని, ప్రజలను అవినీతి అక్రమాల నుంచి కాపాడుతామని స్పష్టం చేశారు. బిజెపి పాలకవర్గం అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నిరంతరం నిఘా పెడతామని తేడాలు వస్తే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలని బిజెపి పాలకవర్గం జాగ్రత్తగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. గత బిఆర్ఎస్ హాయంలో జరిగినట్లు అవినీతి అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. నాడు కేంద్రమంత్రి బండి సంజయ్ సునీల్ రావు అవినీతిపరుడని అనేకసార్లు విమర్శించి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. నాడు విమర్శించి నేడు మళ్లీ డిప్యూటీ మేయర్గా ఎంపిక చేయడంపై ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ లో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించి కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సహకారంతో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పెద్ద ఎత్తున నిధులు తెస్తానని పేర్కొన్నారు. ఏ ఎమ్మెల్యే తేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్ ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు మేనిఫెస్టో ప్రకారం కరీంనగర్ అభివృద్ధికి కృత నిశ్చయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న, భాస్కర్ నాయక్ గుమ్మడి రాజకుమార్, ఆకుల నందిని ఉదయ్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, కల్లేపల్లి శారద బాలరాజు, సికిందర్ ఇక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.





## సిరిసిల్ల మున్సిపల్ పీఠంపై కొలువుదీరిన బిఆర్ఎస్ పార్టీ

### చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి,వైస్ చైర్మన్ దార్ల సందీప్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 16 (జనంసాక్షి);** సోమవారం సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ వైస్ చైర్మెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ గెలుచుకున్న 27 మంది కౌన్సిలర్లతో పాటు స్వతంత్ర అభ్యర్థి 1 ఓటుతో మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇందులో మున్సిపల్ చైర్ పర్సన్ గా జిందం కళ చక్రపాణి వైస్ చైర్మన్గా దార్ల సందీప్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముందుగా 39 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 03వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జిందం కళ చక్రపాణి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 25వ వార్డు కౌన్సిలర్ బింగి రామాంజనేయులు ప్రతిపాదించారు.వారి ప్రతి పాదనను 09వ వార్డు కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ తరపున 27 మంది కౌన్సిలర్లు ఒక స్వతంత్ర అభ్యర్థి కౌన్సిలర్ చేతులెత్తి బలపరిచారు. కాంగ్రెస్ సభ్యులు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 39 మంది సభ్యులలో స్వతంత్ర అభ్యర్థి ఓటుతో కలిపి 28 ఓట్లు బిఆర్ఎస్ అభ్యర్థికి రావడంతో బిఆర్ఎస్ అభ్యర్థి జిందం కళ చక్రపాణి మున్సిపల్ చైర్మన్గా గెలుపొందినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు.అనంతరం వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దార్ల సందీప్ ను ఎలుక వెంకటేశం ప్రతిపాదించగా బుర్ర మల్లికార్జున్ బలపరిచారు దీంతో వైస్ చైర్మన్ గా దార్ల సందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా మిగతా 6లో

## మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన వడ్లూరి సరిత

### వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పేరుమండ్ల మానస

### మున్సిపల్ చైర్ పర్సన్ గా వడ్లూరి సరిత వైస్ చైర్ పర్సన్ గా పెరుమళ్ళ మానసలు ఎన్నిక





**చొప్పదండి, ఫిబ్రవరి 16( జనంసాక్షి):** చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ గా వడ్లురీ సరిత ను ,వైస్ చైర్ పర్సన్ గా పెరుమండ్ల మానస లను సోమవారం ఎన్నుకున్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం వెలువడిన ఫలితాలలో కౌన్సిలర్ల గొలుపొందిన అభ్యర్థులకు సోమవారం చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో చొప్పదండి మొదటి వార్డులో ఎస్సీ మహిళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి సరిత ,ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి అనూష లు గెలుపొందారు .చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మొదటి వార్డు అభ్యర్థి వడ్లూరి సరిత పేరును చైర్పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా, వైస్ చైర్ పర్సన్ గా 14వ వార్డు అభ్యర్థి పెరుమండ్ల మానస పేర్లను ప్రతిపాదించారు.చొప్పదండి పట్టణంలో 14 వార్డులు ఉండగా 10 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మూడు వార్డులలో బీజేపీ పార్టీ అభ్యర్థులు ,ఒక వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందారు. సోమవారం నిర్వహించిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వడ్లూరి సరిత, పెరుమండ్ల మానస లకు పదిమంది అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మద్దతు తెలపడంతో వీరికి మెజారిటీ లభించడంతో వడ్లూరి సరిత మున్సిపల్ చైర్ పర్సన్ గా, పెరుమండ్ల మానస వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు .ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఘనంగా సన్మానించారు.

## రామగుండం కార్పొరేషన్ మేయర్ ఎన్నికకు పోలీస్ బందోబస్తు

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొ న్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో కూడా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ బందోబస్తులో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్, ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశావహుల నిరుత్సాహం



సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 16 (జనంసాక్షి) సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న కౌన్సిల్ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవంలో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యుడొకరు రసాభాస చేశారు. సిరిసిల్లలోని 13వ వార్డుకు చెందిన బుర్ర నారాయణ గౌడ్ కొంత నిరుత్సాహంతో ప్రమాణ స్వీకారం చేయకుండానే మున్సిపల్ సమావేశం మందిరం నుండి బయటకు వెళ్లి ఆందోళన చేశారు. వైస్ చైర్మన్ పదవి తనకే వస్తుందన్న ఆశాభావంతో ఉన్న బుర్ర నారాయణ గౌడ్ అసహనాన్ని వ్యక్తం చేశారు. కౌన్సిలర్ అభ్యర్థులే చక్రం తిప్పారని మండిపడ్డారు. క్యాంపు నుంచి వచ్చే సరికి ఇలా జరుగుతుందని ఊహించలేదని బుర్ర నారాయణ గౌడ్ అన్నారు.రసాభాస అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిందం చక్రపాణి బుజ్జగించి సమావేశం మందిరానికి పంపించారు. నిరుత్సాహంతో ప్రమాణ స్వీకారం చేశారు.

## లింగన్నపేటలోఘనంగా శివరాత్రి వేడుకలు

### శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



గంభీరావుపేట ఫిబ్రవరి 16 (జనం సాక్షి);రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర దేవాలయం శివరాత్రి సందర్భంగా మండలంతో పాటు వివిధ గ్రామాల్లో శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి సోమవారం రోజు అతి పురాతన కాకతీయుల నాటి దేవాలయం శ్రీ గౌరీ నీలకంఠేశ్వర దేవాలయంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులుకు ఆ పరమేశ్వరుడు మొక్కున్న భక్తులకు కోరికలు తీర్చే దేవాలయం అని నమ్ముతారు అనంతరం దీపాదన చేసి మొక్కులు చెల్లించుకున్నారు శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీతో శివాలయాలు కిటకిటలాడాయి ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూడేల్లి సత్యనారాయణ, సభ్యులు కడవేర్గు కిష్టయ్య, అక్కల సిద్దిరాములు,బోడ రాములు ,కడవేర్గు రాజేశం, నర్సింలు, బుచ్చి నర్సింలు, కూడేల్లి భూమలింగం, జలందర్, నాగేంద్రం, కృష్ణమూర్తి, మల్లేశం, అక్కల నర్సింలు, రాజు, బాలరాజు, శ్రీశైలం,చింత శ్రీను,కూడెల్లి కిరణ్ కుమార్ గార్లు పాల్గొన్నారు.హరిహర దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శివ కళ్యాణలింగన్నపేట గ్రామంలో హరిహర దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శివ కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని తీర్థప్రసాదాలు హరిహర దేవాలయం ఆధ్వర్యంలో అందజేశారు,

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి ఫిబ్రవరి 16 (జనం సాక్షి) రుద్రంగి మండల కేంద్రంలో ని శ్రీ బుగ్గ రాజా రాజేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతర,అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పల్లికొండ రెడ్డి, ఉపాధ్యక్షుడు పుట్పాపూర్ మహేష్, ప్రధాన కార్యదర్శి సుర యాదయ్య లు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రుద్రంగి శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు తెలిపారు. ఆయన వెంటఏఎంసీ చైర్మన్ చేయగల తిరుపతి,గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఘనోత్సవం



**అంగరంగ వైభవంగా సాగిన శివరాత్రి వేడుకలు**

**చిన్నారుల నృత్యాలతో కనువిందు చేసిన శివరాత్రి వేడుకలు**

మంథని, (జనంసాక్షి) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మార్కెట్ ఏరియాలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఉత్సవాలు భక్తి,సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగి స్థానికులను ఆకట్టుకున్నాయి. పవిత్ర వేడుకలలో భాగంగా ఆర్కెస్ట్రా భక్తి గీతాలతో సభను పరవశింపజేసింది. శ్రీ శారద నృత్య కళాపీఠం ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యా ర్థులు ప్రదర్శించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల భావవ్యక్తీకరణ, లయబద్ధత, వేదికపై ఆత్మవిశ్వాసం సభలో చప్పట్ల వర్షం కురిపించింది. శివతాండవ నృత్యాలు ఆధ్యాత్మిక పరవశాన్ని కలిగించాయి. యువసేన ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ కార్యక్రమాలకు ప్రత్యేక శోభను తెచ్చింది.వేదికపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లు,ప్రత్యేక ప్రసంగాలు, భక్తి ప్రదర్శనలు కుటుంబ సమేతంగా హాజరైన ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఇలాంటి వైభవమైన ఉత్సవాలు నిర్వహించడం యువసేన ప్రత్యేకతగా మారిందని, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం,సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే లక్ష్యమని యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు కొత్తపల్లి సతీష్ , గుంజపడుగు నరేష్, యువసేన నాయకులు అలాగే వివిధ పార్టీల నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు



ముస్తాబాద్ ఫిబ్రవరి 16( జనం సాక్షి)అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం.సర్పంచ్ చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటుపౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యంతెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది.ఈ కమిటీకి సర్పంచ్ చైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

# మీ బంగారం నాణ్యత మీకు తెలుసా



పిట్లం ఫిబ్రవరి 16(జనం సాక్షి)బంగారం అంటే భద్రత కానీ అదే ఆసరాగా తీసుకొని కొందరు బంగారు వ్యాపారస్తులు అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా పిట్లం మండల కేంద్రంలోని ఓ బంగారు వ్యాపారస్తుడు తమ చేతివాటం ప్రదర్శించాడు. ప్యూరిటీ లేని బంగారాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జుక్కల్ నియోజకవర్గం తో పాటు పక్కనే మెదక్ జిల్లా మరియు కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన ప్రజలు కూడా పిట్లం బంగారానికి అంత బ్రాండ్ వ్యాల్యూ ఉండేది. 24 క్యారెట్ ప్యూరిటీ అని చెప్పి తక్కువ మిశ్రమం ఉన్న బంగారం అంట కడుతున్నారని బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎటువంటి ఆల్ మార్క్ లేకుండా బంగారాన్ని అమ్ముతున్నారని బాధితులు వాపోతున్నారు. ఎటువంటి హాల్ మార్క్ లేకుండా బంగారాన్ని అమ్ముతున్నారని కనీసం వాటికి సంబంధించిన హాల్ మార్క్ తెలిపే కార్డు కూడా ఇవ్వక పోవడం విడ్డూరం. బంగారు ఆభరణాలు కొనుగోలులో ఎందరో అమాయకులు రైతులు మోసపోతున్నారు. పెద్ద ఎత్తున సొమ్ము కోల్పోతున్నారు. అయినా ప్యూరిటీ కానీ తూనికలు కొలతల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు వినియోగదారులను నిలువునా మోసగిస్తున్నారు. బంగారం ధర రోజు రోజు కు పెరిగి పోతుండడంతో అంతే రీతిలో మోసాలు ఎక్కువ య్యాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంత వాసులు నిత్యం ఈ వంచనకు గురి అవుతున్నారు. అయితే నాణ్యత తెలిపే హాల్ మార్క్ విషయంలో వినియోగదారులను మోసగిస్తున్నారు 24 క్యారెట్ల బంగారు ఆభరణం 22 క్యారెట్ల బంగారు ఆభరణాన్ని కట్టబెడుతున్నారు గ్రామీణ ప్రాంతా ప్రజలలో బంగారం విషయంలో అవగాహన లేని జనం పెద్ద ఎత్తున మోసపోతున్నారు. బంగారం నాణ్యత పరిశీలించే క్యారెట్ ట్రెజేషన్ యంత్రం వాడటం లేదు హాల్ మార్క్ తప్పనిసరి. బంగారు ఆభరణాలకు సంబంధించి హాల్ మార్క్ ద్వారా స్వచ్ఛత నాణ్యత తెలుస్తుంది. భారతీయ ప్రమాణాల మండలి( బిఐఎస్) నిబంధనల మేరకు వ్యాపా రులు హాల్ మార్క్ తోనే విక్ర యించాల్సి ఉంటది 24 క్యారెట్ల బంగారంపై 999, 22 క్యారెట్లు916, అనే ముద్ర ఉంటుంది. ఈ నంబరు తర్వాత హాల్ మార్క్ చేసిన కేంద్రం గుర్తు తయారైన సంవత్సరం ఆంగ్ల అక్షరం కోడ్ ఉంటుంది బిఐఎస్ ధ్రువీకరించిన ఆభరణాల తయారీదారులు కోరుతూ ఉంటుంది. ప్రజలు తాము కొనుగోలు చేసిన ఆభరణం ఉంటే వ్యాపారి పరిహారం చెల్లించాల్సి ఉంటుంది ప్యూరిటీతో లోటు ఆధారంగా వచ్చిన తేడా మొత్తానికి రెండింతలు పరీక్షకు అయిన చార్జీలు వ్యాపారి కొనుగోలుదారుడికి పరిహారం చెల్లించాలి.హాల్ మార్క్ లేనట్లయితే మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటా యి.అంటూ వినియోగదారుల నే కాక ఇటు జీరో వ్యాపారంతో పన్ను ఎగ్గొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇకనైనా ప్రజలు వ్యాపారస్తుల దగ్గర బంగారు ఆభరణాలు కొనుగోలు సమ యంలో ప్యూరిటీతో విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# బోధన్ మున్సిపల్ చైర్మన్‌గా తూము పద్మ శరత్ రెడ్డి

## వైస్ చైర్మన్ గా మీర్ ఇలియాస్ అలీ
## ఎన్నికకు బీజేపీ కౌన్సిలర్లు దూరం
## ఎక్స్ అఫీషియో హోదాలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరు



**బోధన్, ఫిబ్రవరి 16 ( జనంసాక్షి )** : బోధన్ మున్సిపాలిటీ హాలులో సోమవారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిసాయి. ఎంతో ఉత్కంఠకు దారితీసిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియకు అధికార కాంగ్రెస్ పార్టీకి ఎంఐఎం మద్దతు పెళ్ళికూతురు తెలపడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక సులువుగా మారింది. 38 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీకి 17, ఎంఐఎంకు 12, బీఆర్ఎస్ 5, ఇండిపెండెంట్ ఒకరు విజయం సాధించారు. అయితే మ్యాజిక్ ఫిగర్ సాధించాలంటే 20 మంది కౌన్సిలర్లు ఉండాల్సి ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ వద్ద ఒక ఇండిపెండెంట్, ఎక్స్ అఫీషియోను కలుపుకొని 19 కి చేరింది. అయితే ఒక్కసారిగా ఎంఐఎం అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు పలకడంతో నేడు జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ 17 ఎంఐఎం 12 ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మరియు ఎక్స్ అఫీషియో ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మద్దతు పలకడంతో మొత్తం 31 మందితో బోధన్ మున్సిపల్ చైర్మన్ గా తూము పద్మ శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ గా మీర్ ఇలియాస్ అలీలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారికంగా ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బోధన్ సబ్ కలెక్టర్ అధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. మద్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ గా తూము పద్మాశరత్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా మీర్ ఇలియాస్ అలీని ప్రకటించారు. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా బోధన్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు లు మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏదీ ఏమైనా ఎంతో ఉత్కంఠ వాతావరణం లో బోధన్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని భావించిన పట్టణ ప్రజలకు ఎంఐఎం మద్దతుగా ఎన్నిక సులువుగా మారిందని చెప్పవచ్చు.

# హోంగార్డ్ వడ్ల లక్ష్మీపతికి ఎస్పీ యం. రాజేష్ చంద్ర,ఘన సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (జనం సాక్షి)**పదవీ విరమణ పొందిన వడ్ల లక్ష్మీపతికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు.కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డు గా సుమారు 27 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న వడ్ల లక్ష్మీపతికి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆయనను పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. జిల్లా పోలీస్ యంత్రాంగం తరఫున లక్ష్మీపతికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ, హోంగార్డ్ వడ్ల లక్ష్మీపతి పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు అత్యంత నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వహించి శాఖకు ఎనలేని సేవలు అందించారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ఆయన చేసిన పనులు, చూపిన క్రమశిక్షణ తోటి సిబ్బందికి ఆదర్శమని, ఆయన చేసిన సేవలు పోలీస్ శాఖలో ఎప్పటికీ గుర్తుండి పోతాయని ఎస్పీ పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం లక్ష్మీపతి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయనకు ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ తరఫున తగిన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని, తమ ఆనందాన్ని పంచుకు న్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొని లక్ష్మీపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# సిరిసిల్ల మున్సిపల్ పగ్గాలు జిందం కళ “కే

## మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థుల ప్రమాణ స్వీకారం





**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 16. (జనంసాక్షి)** అనేక నాటకీయ పరిణామాల మధ్య మరోసారి జిందం కళ సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా పగ్గాలు చేపట్టారు.సిరిసిల్ల మున్సిపల్ లో 39 వార్డులకు గాను 27 మంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, ఆరుగురు కాంగ్రెస్, అయిదుగురు బిజెపి అభ్యర్థులు, ఒకరు ఇండిపెండెంట్ గా గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధికంగా గెలుపొందడంతో వారు హైదరాబాద్ క్యాంపుకు ఈనెల 13వ తేదీన తరలి వెళ్లారు. రెండు రోజుల అనంతరం 16వ తేదీన నేరుగా మున్సిపల్ కు చేరుకుని ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారాన్ని ఆర్ డీవో వెంకటేశ్వర్లు వార్డుల వారిగా అభ్యర్థుల్ని పిలుస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మొదటగా మున్సిపల్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన జిందం కళను స్థానిక 25 వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన బింగి రామాంజనేయులు ప్రతిపాదించగా, మరో అభ్యర్థి దొంతర వేణి కళ్యాణి బలపరిచారు. అనంతరం వైస్ చైర్మన్ పదవికి గాను 34వ వార్డుకు చెందిన దార్ల సందీప్ ను బిఆర్ఎస్ పార్టీకి చెందినఅభ్యర్థి ఎలుక వెంకటేశం ప్రతిపాదించగా 29వ వార్డుకు చెందిన అభ్యర్థి గెంట్యాల శ్యామల బలపర్చారు. 27 మంది సభ్యుల ఆమోదంతో పాటు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మొత్తం 28 మంది బలపరచగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇరువురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశం కు కాంగ్రెస్ కౌన్సిలర్లు డుమ్మా కొట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన జిందం కళా చక్రపాణి రెండోసారి ఒక మహిళా చైర్ పర్సన్ గా మున్సిపల్ కు ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. సిరిసిల్ల మూడవ వార్డు ప్రజలు రెండోసారి గెలిపించి మున్సిపల్ కు పంపించడం పట్ల చైర్ పర్సన్ గా ఎన్నికైన జిందం కళ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని మున్సిపల్ చైర్మన్ గా ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి





**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ నూతన చైర్మన్ గా 11వ వార్డు కౌన్సిలర్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ గా ఐదో వార్డ్ కౌన్సిలర్ ముసుకుల సహేందర్ రెడ్డి లు ఎన్నికయ్యారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కాసబోయిన సురేష్ ప్రోసిడింగ్ ఆఫీసర్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ సమక్షములో నూతన కౌన్సిలర్లు ప్రమాణ స్వీ కారం చేసిన అనంతరం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలు నిర్వహించారు. వోడ్నాల శ్రీనివాస్ ని చైర్మన్ అభ్యర్థిగా మద్దికట్ల స్రవంతి ప్రతిపా దించగా.. మారుపాక నిహారిక బలపర్చగా, అలాగే వైస్ చైర్ పర్సన్ గా సహేందర్ రెడ్డి ముస్కుల ని కుర్ర లింగయ్య ప్రతిపాదించగా పెంటరి రాజేందర్ బలపరిచారు. ఈ సందర్భం గా నూతన చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి లు మాట్లా డుతూ.. తమపై నమ్మకంతో చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన కౌన్సిలర్లకు, తమ ఎన్నికకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారంతో మంథని మున్సిపల్ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి మోడల్ టౌన్ గా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయాను

## రోడ్డు విస్తర్ల భూమి కోల్పోయిన రైతు తండ్రి ఆవేదన



**ముత్తారం ఫిబ్రవరి 16(జనంసాక్షి)**నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కింద భూములు కోల్పోయే రైతులకు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టం పరిహారం చెల్లించలేదని అధికారుల నిర్లక్ష్యం వ్యవహారంతో తక్కువ పరిహారం చెల్లించారాని రైతు తండ్రి గొర్రె స్వామి ఆవేదన వ్యక్తం చేశారు.ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గొర్రె మహేష్ భూమిని నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే విస్తరణలో భాగంగా లక్కారం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 408 లోని భూమిని సేకరించడం జరిగిందని ఆ భూ సేకరణలో భాగంగా భూమిలో ఉన్న బోరు దానికి పైపులైనుకు సంబంధించిన అంచనా వ్యయమును అధికారులు తప్పుగా తక్కువగా ఉందని అంచన వేసి ఉన్నత అధికారులకు పంపించడంతో అతి తక్కువ పరిహారం చెల్లించారని తెలిపారు.నష్టపరిహారంలో భాగంగా డబ్బులు చెల్లించాల్సి ఉండగా రెండు కిలోమీటర్ల మేర ఉన్న పైప్ లైన్లకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని పలుమార్లు అధికారులను విన్నవించుకున్న నామమాత్రంగానే మళ్ళీ సర్వే సర్వే చేపిస్తున్నామని చెప్తున్నారని తెలిపారు. కాకుండా గ్రామంలోని మరి కొంతమందికి అంచనాలకు మించి నష్టపరిహారం అధికారులు చెల్లించాలని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతు గొర్రె మహేష్ తండ్రి స్వామి సోమవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

# కాలువ పనులను పూర్తిచేసి త్వరలోనే సాగునీరు అందిస్తాం

## కెనాల్ ను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడిఫిబ్రవరి16 (జనంసాక్షి):**రైతులు ఆందోళన చెందవద్దని దెబ్బతిన్న కాలువ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి వద్ద తోటపల్లి నుండి సైదాపూర్ మండలానికి వెళ్ళే కాలువను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భారీ వర్షాలకు దెబ్బతిన్న కాలువలను పరిశీలించి,సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.కాలువల్లో నడుస్తున్న మరమ్మత్తుల పనులను పరిశీలించారు.కాలువ పనులు పూర్తి చేసి రైతులకు త్వరలోనే సాగు నీరు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్,వెనక్కేపల్లి సింగిల్ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,సర్పంచులు కొంకట మౌనిక, అల్లేపు సంపత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్,మాచమల్ల రమణయ్య,బడుకోలు దేవేందర్ రెడ్డి,కానుగంటి సత్యం రెడ్డి,మాచమల్ల కిషోర్,తదితరులు పాలుగొన్నారు

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

## వైస్ చైర్ పర్సన్‌గా తురగ సౌజన్య



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్, వైస్ చైర్ పర్సన్?గా తురగ సౌజన్యరాయికల్ మున్సిపాలిటీలో కొనసాగిన రాజకీయ ఉత్కంఠకు తెరపడింది.మున్సిపల్ చైర్మన్ పీఠానికి ఇద్దరు మాత్రమే నామినేషన్ దాఖలు.చేయగా భాజపా నుంచి కల్లెడ ధర్మపురి ని కునరపు మానస ప్రతిపాదించగా తోపరపు ప్రశాంతి బలపరిచారు. బిఆర్ఎస్ నుండి తురగ సౌజన్య కట్కం రవీందర్ ను చైర్మన్ గా ప్రతిపాదన చేయగా ఎలిగేటి లతిక బల పరిచారు.కాంగ్రెస్,బారాస సభ్యుల తో పాటు స్వాతంత్ర అభ్యర్థి మద్దతు ఇవ్వడంతో బారాస పార్టీ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను దక్కించు కున్నారు .రాయికల్ పురపాలిక చైర్మన్ గా కట్కం రవీందర్,వైస్ చైర్ పర్సన్ గా తురగ సౌజన్య ఎన్నికయ్యారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పురపాలక చైర్మెన్ గా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.రాయికల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు.వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరితో సమన్వయంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పురపాలిక సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ మేయర్‌ను కలిసిన ముదిరాజ్ ప్రతినిధులు



**ఎడపల్లి, ఫిబ్రవరి 16 ( జనంసాక్షి ) :** నిజామా బాద్ నగర మేయర్ గా ఎన్నికైన కూంగాయల ఉమారాణి ముదిరాజ్ ను ఎడపల్లి మండలంకు చెందిన తెలంగాణ ముది రాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు టి కృష్ణ ముదిరాజ్, ఎడపల్లి మం డల అధ్యక్షులు వడ్డెన్న ముదిరాజు లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిజామాబాద్ నగర మేయర్ గా ముదిరాజ్ అభ్యర్థికి కేటాయించడం కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉందని చాటి చెప్పడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నిజామాబాద్ జిల్లాలలో నిజామాబాద్ మేయర్ తోపాటు అన్ని మున్సిపల్ చైర్మన్ లను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు.

# శోభాయానమానంగా ఏకచక్ర శివాలయ రథోత్సవం

## ముగిసిన శివరాత్రి ఉత్సవాలు



**బోధన్, ఫిబ్రవరి 16 ( జనంసాక్షి ) :** బోధన్ ఏక చక్ర శివాలయ రథోత్సవం సోమవారం సాయంత్రం శోభాయానమానంగా సాగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయగా బోధన్ ఎసిపి శ్రీనివాస్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కమల, డిసిసిబి మాజీ చైర్మన్ పట్వారి గంగాధర్, గ్రామ పెద్దలు వినోద్ పట్వారి, బీర్కురు శంకర్, 15వ వార్డ్ కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి, నవీన్, ట్రాన్స్ కో ఏఈ నాయిని కృష్ణతో పాటు పలువురు రథయాత్రలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. రథయాత్ర ముగియడంతో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు ముగిసినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు జాతర ఉత్సవాలకు సహకరించిన భక్తులకు, అధికారులకు, పోలీసు అధికారులకు, ఇతర ప్రముఖులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్)

## వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ముంతాజ్ అలీ ఎడి (జావిద్)



**జమ్మికుంట ఫిబ్రవరి 16 (జనం సాక్షి):**జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మెన్ ఎన్నికకు తెరపడింది. చివరి నిమిషం లో అనూహ్య రీతిలో బి అర్ ఎస్ పార్టీ పన్నెండు మంది అభ్యర్థులు,ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులతో కలిసి వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు.ఇండిపెండెంట్ అభ్యర్థి మొలుగు ప్రశాంత్ కుమార్ చైర్మెన్ గా,బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి ముంతాజ్ అలీ ఏడి (జావిద్) వైస్ చైర్మెన్ గా ఎన్నికయ్యారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ముప్పై వార్డులుండగా పన్నెండు బి అర్ ఎస్,పది కాంగ్రెస్,నలుగురు బిజెపి,ముగ్గురు ఇండిపెండెంట్ లు,ఒక్కరు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు గెలుపొందారు.అయితే ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడం తో మూడు రోజుల నుండి అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ వ్యూహాలతో క్యాంపులు నిర్వహించింది. సోమవారం చివరి నిమిషం లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి బి అర్ ఎస్,ఇండిపెండెంట్ లు మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు.పదిమంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సైతం హాజరయ్యారు .బిజెపి పార్టీకి చెందిన నలుగురు,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థి చైర్మన్ ఎన్నికకు గైహాజరయ్యారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఇండిపెండెంట్ లతో హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ తరుణంలో ఇండిపెండెంట్ అభ్యర్థి మొలుగు ప్రశాంత్ కుమార్ బి అర్ ఎస్ కండువా కప్పుకొని ప్రమాణ స్వీకారం చేయడం పై కాంగ్రెస్ అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్ లు ఒక మహిళ బి అర్ ఎస్ అభ్యర్థి నీ తమ వైపు తీసు కెళ్ళే ప్రయత్నం చేయడం తో ఇరు పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది.చివరికి ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రశాంత్ కుమార్(దిలీప్) కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తరపున మద్దతు తెలుపడంతో కండువా లేకుండా ప్రమాణ స్వీకారంగా మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), బీఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ చైర్మెన్ గా ముంతాజ్ అలీ ఎడి (జావిద్) ఎన్నికయ్యారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠ భరితంగా ఉండడంతో హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# మంథని గెలుపు.. మంత్రి శ్రీధర్ బాబుకు అంకితం

**మంథని, (జనంసాక్షి) :** సుదీర్ఘ కాలం 13 సంవత్సరాల తర్వాత మంథని లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరిగిందని.. మంథని మున్సిపల్ గెలుపు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషికి అంకితం అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు అన్నారు. రాబోయే మరో 15 ఏళ్ల కాలం మంథని మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మంథని పట్టణంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుగుల సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో శ్రీను బాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీపాద రావు విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు శ్రీను బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు.. మంథని ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత హంగులతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని



నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంథని మున్సిపల్ పీఠాన్ని కట్టబెట్టడం జరిగిందన్నారు. ఈ విజయానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, ప్రతి కార్యకర్తకు, మంథని మున్సిపల్ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# కిష్టంపల్లె లోనే అంగన్వాడి సెంటర్ కొనసాగించాలి

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న అంగన్వాడి-5 కేంద్రంను ప్రస్తుత స్థానంలోనే కొనసాగించాలని కిష్టంపల్లె వాసులు కమాన్ పూర్ ఎంపీడీవో ప్రియాంక కు, గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. కిష్టంపల్లె లో ఉన్నటువంటి అంగన్ వాడి కేంద్రం-5 ను కమాన్ పూర్ కు మార్చడం వలన కిష్టం పల్లె, పిల్లిపల్లె లోని తమ పిల్లలను బడికి పంపుటకై అంగన్ వాడి కేంద్రం దూరంగా ఉండటంవల్ల మేము బడికి పంపలేకపోతున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాలు, గుడ్లు వంటి పోషక పదార్థాలు తీసుకోవడానికి దూరంగా ఉన్న ఇట్టి సెంటర్ కి రావడానికి, పోవడానికి చాల ఇబ్బందులు పడుతున్నార న్నారు. 35 మంది వున్న ఇట్టి అంగన్ వాడి కేంద్రం-5 ను తిరిగి యథాస్థానం అనగా కిష్టంపల్లె గ్రామంలోనే కొనసాగించాలని వారు కోరారు.



# మంథని మున్సిపల్‌లో.. కొలువుదీరిన కొత్త పాలకవర్గం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ లో సోమవారం కొత్త పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ప్రొసీడింగ్ అధికారి, మంథని ఆర్డీవో సురేష్ సమక్షంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ గా కుర్ర లింగయ్య, రెండో వార్డ్ కౌన్సిలర్ గా నూకల కమల్, మూడో వార్డు కౌన్సిలర్ గా మాచిడి రాజుగౌడ్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా ఎరుకల స్రవంతి రమేష్, ఐదవ వార్డు కౌన్సిలర్ గా ముస్కుల సహెందర్ రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ గా పోతరవేణ శ్రీలత క్రాంతి, ఏడవ వార్డ్ కౌన్సిలర్ గా జంబోజు శ్రీమతి సమ్మయ్య, 8వ వార్డు కౌన్సిలర్ గా లైశెట్టి రజిత రాజు, 9వ వార్డు కౌన్సిలర్ గా మారుపాక నిహారిక నాగరాజు, పదవ వార్డ్ కౌన్సిలర్ గా పెంటరి రాజు, 11వ వార్డు కౌన్సిలర్ గా వోడ్నాల శ్రీనివాస్, 12 వార్డు కౌన్సిలర్ గా వేముల లక్ష్మిసమ్మయ్య, 13 వార్డు కౌన్సిలర్ గా ఎల్లంకి వంశీ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజన్న క్షేత్రం పై రాజకీయ రంగుల దాడి

## ఆలయాన్ని వేదిక చేసుకున్న పాలకఅధికార వైఖరి భక్తుల విశ్వాసాలపై దాడేనా



**జగిత్యాల బ్యూరో జనం సాక్షి :**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రమైన దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయం ప్రస్తుతం తీవ్ర వివాదాలకు కేంద్రంగా మారింది. జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా అపారమైన ఖ్యాతి గడించిన ఈ దుబ్బ రాజన్న దేవాలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్న తరుణంలో ఆలయ పవిత్రతను దెబ్బతీసేలా జరిగిన చర్యలు భక్తులను కలచివేస్తున్నాయి. జిల్లాలో అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయంపై భాగంలో కాంగ్రెస్ పార్టీ జెండా రంగులను తలపించే రంగులు వేయడం తీవ్ర అభ్యంతరకరంగా మారింది. ఇది యాదృచ్ఛికమా? లేక పాలకుల ప్రభావంతో అధికారులే ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యనా? అనే అనుమానాలు భక్తుల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. మహాశివరాత్రి వంటి మహత్తర పర్వదినంలో, లక్షలాది భక్తులు దర్శనానికి తరలివచ్చే వేళ, దేవాలయాన్ని రాజకీయ సంకేతాల వేదికగా మార్చడం భక్తి?రాజకీయాల మధ్య గీతను చెరిపేసే ప్రమాదకర ధోరణిగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవస్థానాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్న మౌలిక సూత్రాన్ని పాలకవర్గం, జిల్లా యంత్రాంగం విస్మరించాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారం దేవస్థాన అధికారుల నిర్లక్ష్యాన్ని, అలాగే పాలకవర్గానికి అనుకూలంగా వ్యవహరించే అధికారుల వైఖరిని బట్టబయలు చేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఒక ఆలయానికి మాత్రమే సంబంధించిన విషయం కాదు. రాష్ట్రంలో పాలకులు మారితే దేవాలయాల రంగులూ మారతాయా? అన్న ప్రమాదకర ప్రశ్నకు ఇది నిదర్శనంగా మారుతోంది. ఆలయాల పవిత్రతను కాపాడాల్సిన ప్రభుత్వమే, అధికార యంత్రాంగమే ఈ విధంగా వ్యవహరిస్తే, రేపు మరెన్ని పుణ్యక్షేత్రాలు రాజకీయ రంగుల్లో మునిగిపోతాయో అన్న భయం వ్యక్తమవుతోంది. ఇకనైనా దేవస్థాన అధికారులు, పాలకవర్గం, జిల్లా యంత్రాంగం స్పందించి దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయాన్ని రాజకీయ రంగుల నుంచి విముక్తం చేయాల్సిన బాధ్యతను నిర్వర్తించాలి.రాజకీయాల ఆటస్థలాలు కావు అన్న సత్యాన్ని పాలకులు గుర్తించక పోతే, భక్తుల ఆగ్రహం మరింత తీవ్రమయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళాల అభివృద్ధికి తోడ్పడుతా

## 15వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 16 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అభివృద్ధికి సహకరిస్తానని 15వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 15వ డివిజన్ నుండి పోటీ చేసే అవకాశాన్ని కల్పించినటువంటి దుద్దిల శ్రీధర్ బాబుకి అదే విధంగా రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్యేకి పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో నాకు ఓట్లు వేసిన డివిజన్లోని ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఇచ్చినటువంటి ఈ అవకాశంతో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టాలను ఎప్పటికప్పుడు పరష్కరిస్తూ మంత్రి ఆశీస్సులతో అదే విధంగా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ సహకారంతో డివిజన్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తాన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మాకు విజయాన్ని అందించాలనుకున్న కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి నమ్మకద్రోహం చేసి పార్టీ బీ-ఫామ్ ఇచ్చిన అభ్యర్థికి కాకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి బహిరంగంగా మద్దతు తెలిపి నా ఓటమికి కారుకుల య్యారని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి, ఎమ్మెల్యే మక్కాన్సింగ్‌కి పూర్తిస్థాయి నివేదికను ఆధారాలతో సహా అందజేయడం జరిగిందన్నారు. వారు స్పందిస్తూ పార్టీకి నష్టం కలిగించిన వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు రక్షణకు నిరంతరం అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా వారికి అండగా ఉంటూ ఆ కష్టాల్లో పాలుపంచుకుంటానని, అంతేకాకుండా మొన్న గెలిచిన అభ్యర్థి రెండు రోజులు కిందట గెలిచి రెండు రోజులు తిరగకముందే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఫోన్లు చేసి బెదిరించే కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి బెదిరింపులు మానుకోవాలాని డివిజన్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ ఇచ్చిన మాట నిలుపుకునేందుకు ప్రయత్నం చేయాలని, అది వదిలిపెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇంకొకసారి ఇలాంటి సంఘటన పునరావృతం అయితే మీపై ఎలాంటి చర్యలకైనా వెనకాడేది లేదని, గెలిచిన కార్పొరేటర్ పద్ధతి మార్చుకో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి లబ్ధి పొందాలంటే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదని, నా కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వస్తా ఏ పనైనా చేయడానికి నేను వెనకాడని తెలిపారు. డివిజన్లో శిఖండి పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేను ఒకటేచావలేని దద్దమ్మలు నన్ను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేలేదని వారికి కూడా త్వరలోనే తగిన బుద్ధి చెప్తాన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మషుక్‌రబ్బాని, పోగుల వీరారెడ్డి, గడ్డం సతీష్ కుమార్, కర్రీ నవీన్, కనుకుట్ల రాజేష్, అసలం ఖాన్, నరేష్, సురేష్, షేక్ మైనుద్దీన్, షబ్బీర్, కిరణ్, బొంత తిరుపతి, దువ్వ జనగామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కౌన్సిలర్ల కు సన్మానం చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (జనం సాక్షి)**ఇటీవల జరిగిన కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ముగ్గురు నూతన కౌన్సిలర్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత, 1వ వార్డ్ కౌన్సిలర్ గడ్డమిది మహేష్, 21వ తాటి లావణ్య ప్రసాద్ లను పీసీసీ ప్రధాన కార్యదర్శి సన్మానించారు. వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కు పెద్దపీట వేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కోరారు. వార్డుల్లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని కోరారు.

## ప్రమాణ స్వీకారోత్సవానికి పోలీసుల భద్రతా చర్యలు



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 16 .(జనంసాక్షి)** .సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి.గీథే పర్యవేక్షించారు. ఆధ్వర్యంలో సోమ వారం ఉదయం హైదరాబాద్ క్యాంపు నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు నేరుగా మున్సిపల్ చేరుకున్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. మున్సిపల్ కు ఫర్లాంగు దూరంలో ఎవరిని మున్సిపల్ ఆవరణలో కి ఇతరులను ఎవరిని రాకుండా భద్రతా చర్యలు చేపట్టారు.

# తాళం వేసి ఉన్న అంగన్వాడీ కేంద్రం

## పట్టించుకోని మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు




**ముత్తారం ఫిబ్రవరి 16(జనంసాక్షి)** ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్,ఆయా లేని కారణంగా సోమవారం అంగన్వాడి కేంద్రం మూసి వేశారు. ఈ విషయంపై స్థానికులను అడుగగా అంగన్వాడి టీచర్ అనేక మార్లుగా అంగన్వాడి కేంద్రానికి ఏదో ఒక పని పేరు చెప్పుకొని రావడంలేదని గ్రామస్తులు అంటున్నారు.గ్రామంలో పరిధిలో దాదాపు 10 నుంచి20 మంది ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తోపాటు మరికొంత మంది గర్భిణీ మహిళలకు ఉన్నారని, వారికి అంగన్వాడి కేంద్రం ద్వారా అందే సేవలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పీఎం పోషణ్, సప్లమెంటరీ న్యూట్రిషన్ స్కీం ద్వారా మహిళలు,చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని, రక్తహీనత రూపుమాపేందుకు ఈ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉత్తమమైన సేవలు అందిస్తున్న సేవలు కూడా గ్రామ ప్రజలకు సేవలు అందడం లేదన్నారు.కేవలం సిబ్బంది లేకపోవడంతో గత కొన్ని రోజులగా అంగన్వాడి టీచర్ వ్యక్తిగత అవసరాల గురించి అంగన్వాడీ సర్వీస్ కేంద్రం తాళం వేసి ఉంటుందని వారు తెలిపారు.వెంటనే సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై చిన్నారికి మూడు యూనిట్ల రక్తం అందజేత

## మానవత్వాన్ని చాటిన రక్తదాతలు సంతోష్ రెడ్డి,రోహిత్, విక్రమ్,



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి కళ్యాణికి గుండె ఆపరేషన్ నిమిత్తమై సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సామల సంతోష్ రెడ్డి, రోహిత్,,విక్రమ్ లు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామల సంతోష్ రెడ్డి 47 వ సారి రక్తదానం చేయడమే కాకుండా తన తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులను కూడా రక్తదానంలో భాగస్వాములుగా చేయడం చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు,రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తామని అన్నారు.

# గూడ్స్ ఆటో ట్రాలీ అధ్యక్షునిగా లాల్ మహమ్మద్



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గూడ్స్ ఆటో ట్రాలీ యజమానులు 30 మంది సోమవారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించుకోగా ఏకగ్రీవంగా సయ్యద్ లాల్ మహమ్మద్‌ను ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఉపాధ్య క్షులుగా రామిండ్ల బాబు, కార్యదర్శిగా జవహర్ లాల్, కోశాధికారిగా బాద వెంకట్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా వారు కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారు. ఎన్నికైనా గూడ్స్ ఆటో ట్రాలీ యూనియన్ నాయకులు, సభ్యులు ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయితీ పాలకవర్గం ఇటీవల ఎన్నికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, ఉప సర్పంచ్ బందారపు బాల్‌రెడ్డిలను గ్రామపంచాయితీకి వెళ్ళి శాల్వలు కప్పి సన్మానించారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్‌లు నూతనంగా ఎంపికైనా కమిటీని సన్మానించారు.

# కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు క్యాలెండర్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్వి



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 16,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా భారతీయ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు విద్యార్థులకు సోమవారం క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా బిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున పరీక్షలు బాగా రాసి కళాశాలకు వంద శాతం రిజల్ట్ వచ్చేలా చేయాలన్నారు. భవిష్యత్తు కాలంలో విద్యార్థులు ఏ విధంగా తమ గోల్ సాధించాలో వివరించారు. కళాశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసు కొని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్ళినట్లు బిఆర్ఎస్వి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు సయ్యద్ జుబేర్, రాకేష్, పూర్ణ, అయాజ్‌లు పాల్గొన్నారు.

# యాగంటి క్షేత్రనికి భారీ విరాళం

## ధాత.దండుగుల నాగేష్ గారి సేవా గుణం



**సైదాపూర్ ఫిబ్రవరి 16 (జనం సాక్షి)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కర్నూల్ జిల్లా యాగంటిలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని . సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దండగుల నగేష్ వీరి తల్లిదండ్రుల (క్రీశే) రాములమ్మ గాలయ్య పేరుపైన యాగంటి స్వామి వారికి సుమారు 6:30 కిలోల వెండి కవచన్నీ అంచనా విలువ 20 లక్షల విలువైన కవచాన్నిస్వామివారికి సమర్పించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, తన ఉదార స్వభావాన్ని చాటుకుంటూ భక్తుల కోసం సుమారు 1500 లీటర్ల చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు వినడానికి వచ్చిన వేలాది మంది భక్తులు ఈ చల్లని మజ్జిగతో తమ దాహార్తిని తీర్చుకున్నారు.కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా, యాగంటి క్షేత్ర అభివృద్ధిలో మరియు భక్తుల సౌకర్యార్థం నాగేష్ గారు నిరంతరం శ్రమిస్తున్నారు., తోటి వారికి సేవ చేయడమే పరమార్థమని నమ్మి, ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన దండుగుల నాగేష్ గారికి అర్చకులు భక్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గోశాల ప్రతినిధులు, ఆలయ సిబ్బంది మరియు ప్రముఖులు పాల్గొని నాగేష్ గారిని ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# నేటి నుంచి ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2026 నందు గెలుపొందిన ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు అందరికీ తేదీ 17.02.2026 నుండి తేదీ 21.02.2026 వరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, ఇతర కార్యక్రమంలో పై శిక్షణ కార్యక్రమంలు నిర్వహించనున్నట్లు కమాన్ పూర్ ఎంపీడీవో ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయము 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు అందరూ తప్పకుండా ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

# మున్సిపల్ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## ప్రజలకు సేవకులుగా పనిచేయాలి



**చొప్పదండి, ఫిబ్రవరి 16( జనం సాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ పథకాలను మెచ్చి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మెజార్టీ సంఖ్యలో గెలుపొందించిన ప్రజలకు పాలకులుగా కాకుండా సేవకులుగా పనిచేసే చొప్పదండి మున్సిపల్ ఆదర్శ మున్సిపల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం ఆవరణలో సోమవారం నిర్వహించిన మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ప్రజలు వారి మాటలు నమ్మకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపొందించడం ఆనందదాయకమని అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చి తీరుతామని పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను తొందరలోనే తీర్చి తీరుతానని పేర్కొన్నారు. ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు నమ్మకస్తులుగా ఉండే విధంగా సేవ చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలుపొందించిన చొప్పదండి ప్రజలకు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వర్ధారి సరిత, వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస, కౌన్సిలర్లను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# భోగాన్ని వీడి ఆధ్యాత్మిక గ్రంథాలను చదవాలి: హ.భ.పా. అనసూజ రెడ్డి



**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 16 (జనంసాక్షి):** దైవభక్తితో పాటు దేశభక్తి అనివార్యం అని హరి భక్త పారాయణ్ అనసూజ రెడ్డి తెలిపారు. సోమవారం పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహ కార్యక్రవ ూనికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భం గా హ.భ.పా. అనసూజ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశం అనే రథానికి దేశభక్తి, దైవభక్తి రెండు రథచక్రాలని తెలిపారు. చత్రపతి శివాజీ, భగత్ సింగ్ వంటి వీరులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మొహాన్ని, మాయను వదలాలని తెలిపారు. సంసారం అంటే కేవలం డబ్బు సంపాదన మాత్రమే కాదని కుటుంబ సభ్యులతో విలువలు పెంచుకోవాలన్నారు. కుటుంబ సభ్యులకు సమయం కేటాయిస్తూ పిల్లలకు సంస్కారం నేర్పించాలని తెలిపారు. మీరాబాయి, సంత్ జనాభాయి, సంత సక్కుబాయి, అహేల్యాబాయి వోల్కర్, రాణి రుద్రమ్మ, వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వకూడదని, పిల్లలకు దగ్గరగా కూర్చోబెట్టుకొని వాళ్ల సందేహాలను నివృత్తి చేయాలని, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవాలని, ఆధ్యాత్మిక భక్తిని పెంపొందించాలని తెలిపారు. చదువు ఒకటే ముఖ్యం కాదని చదువుతోపాటు సంస్కృతి, సాంప్రదాయం, ఆధ్యాత్మికం చాలా ముఖ్యమని తెలిపారు. భోగాన్ని వీడి ఆధ్యాత్మిక గ్రంథాలను పటించాలని తెలిపారు. జాగృతం చేస్తాయని సూచించారు. చిన్న వయస్సు నుంచి ఆధ్యాత్మికం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లిలో వివోఏ అభ్యర్థుల ధర్నా

## తమకు సమాచారం ఇవ్వకుండానే వివోఏ ను ఎన్నుకున్నారని మండిపాటు

**చిగురుమామిడి ఫిబ్రవరి16 (జనంసాక్షి):** మహిళా సంఘం వివోఏ ను తమకు తెలియకుండానే ఎన్నుకొని తీర్మానం చేశారని వివోఏ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సోమవారం మహిళ సంఘం భవనం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఇందిరా గ్రామైక్య సంఘం వివోఏ పోస్ట్ గత మూడు నెలలుగా ఖాళీగా ఉండడంతో సీసీ సత్యనారాయణ దరఖాస్తు చేసుకోవాలని కొన్ని నిబంధనలతో కూడిన నోటిఫికేషన్ ను విడుదల చేశారని,దరఖాస్తు చేసుకున్న తమకు తెలియకుండానే ఏకపక్షంగా వివోఏ ను ఎన్నుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలకు ముందు రజిత వివోఏ పోస్ట్ కు రాజీనామా చేశారని,రాజీనామా చేసిన రజిత కి మళ్ళీ వివోఏ గా ఎన్నుకొని తీర్మానం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.నోటిఫికేషన్ ల్లో ఇచ్చిన నిబంధనలను తుంగలో తొక్కి వారిని ఎన్నుకోవడం ఏంటని ప్రశ్నించారు.వివోఏ కు 8మంది నిరుద్యోగులం దరఖాస్తు చేసుకున్నామని,తమలో ఎవరికిచ్చిన తాము సర్దుకుపోయే వాళ్ళమని చెప్పారు.గత కొన్ని సంవత్సరాలుగా రజిత వివోఏ గా పనిచేస్తున్నారని తమకు ఒకసారి అవకాశం ఇయ్యాలని వారు అధికారులను వేడుకున్నారు. తమకు న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.ఈ విషయమై సిసి సత్యనారాయణ ను వివరణ కోరగా ఇందిరా గ్రామైక్య సంఘంలో 29సంఘాలు ఉండగా రజితకు 21సంఘాల సభ్యులు మద్దతు తెలిపి వారే ఎన్నుకున్నారని తనకు ఆఎన్నికలో సంబంధం లేదని, ఎన్నుకున్న వ్యక్తిని తీర్మానం చేసి పై అధికారులకు పంపించడమే తన బాధ్యత అని గుర్తు చేశారు. ధర్నా చేసిన వారిలో భోజ త్రివేణి, బొంతల శైలజ,దరిపెల్లి లత,ఎంద్ర స్వప్న,పెండల ప్రభ తదితరులు ఉన్నారు.



# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీంను పరామర్శించిన కొండూరి రవీందర్రావు



**గంభీరావుపేట ఫిబ్రవరి 16 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎస్ ఎస్ కేబుల్ రిపోర్టర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం గారిని కొండూరి రవీందర్ రావు పరామర్శించారు ఇటీవల అబ్దుల్ రహీం తల్లి మృతి చెందగా ఈ విషయం తెలుసుకొని సోమవారం రోజు ఇంటికి వెళ్లి తన పగడ సంతాపం తెలిపారు.. వారి వెంట పాల్గొన్నారు

# కోరుట్ల పీఠం కాంగ్రెస్ కైవేశం

**కథలాపూర్, ఫిబ్రవరి 16(జనం సాక్షి)** కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా తిరుమల వసంత గంగాధర్ గౌడ్ ముద్దు బిడ్డ బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ కావడం చాలా సంతోషంగా ఉన్నది ఒకటి కాంగ్రెస్ ను నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని దీనివల్ల మెసేజ్ కూడా ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని వెన్నంటున్న తిరుమల వసంత గంగాధర్ కి యావత్ జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.




## మొదటి సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**పెద్దపల్లి,ఫిబ్రవరి 16(జనంసాక్షి) :**
శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన మొదటి సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు బీకాం,బీఎస్సీ విభాగం నుండి అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది. పూదరి దుర్గ భవాని 9.16 (బిటిబిసి) ముత్యాల సౌమ్య 9.12 (బి జెడ్ సి)పుట్ట అక్షయ 9.04 (ఎమ్ఎస్ టి డిఎస్) అప్పని లక్ష్మీ ప్రసన్న 9.0 (ఎమ్ ఎస్ టి డి ఎస్) పూదరి హాసిని 8.84 (బి జెడ్ సి) బాతుల సుసన్య 8.72 (బీటీ బీసీ) పుట్ట అశ్విత 8.72 (ఎం ఎస్ టి డి ఎస్) సిద్ధ సౌమ్య 8.68 (ఎం ఎస్ టి డి ఎస్( మెరుగు కావ్య శ్రీ 8.64 (బికాం సి ఎ) పొన్నం సాయి లక్ష్మి 8.64 (బీకాం సీఏ) సౌదా బేగం 8.60( బీకాం సి ఏ)ఎస్జిపిఏ సాధించడం జరిగింది.8.0 పైగా ఎస్జీపిఏ 22 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందిస్తూ,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శంకర్ దాసమయ్య ఉత్సవాలు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణం మేరుసంఘం అధ్వర్యంలో లో ఆదివారం ఘనంగా మేరు కులదైవం అయిన శంకర్ దాసమయ్య ఉత్సవాలు ఆయన పేరు మీద ఉత్సవములు.ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు ప్రజలందరూ సుక శాంతులతో ఉండాలని పంటలు బాగా పండాలని పెద్దపల్లి లోని అన్ని దేవాలయములో ప్రత్యేక అభిశేకములు నిర్వహించడం జరిగింది.ముత్యాల పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజతో ప్రారంభించి శివాలయం మీదుగా శోబాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మేరు కుల సభ్యులందరూ పాల్గొన్నారు.

### మహా శివరాత్రి సందర్బంగా నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణరావు

**ఎలిగేడు,ఫిబ్రవరి 16 (జనంసాక్షి) :** మహా శివరాత్రి పర్వదినం సందర్బంగా ఎలిగేడు మండలం, రాముల పల్లి (ర్యాకల్‌దేవ్‌పల్లి) నాగలింగేశ్వర స్వామి ఆలయంలో కుటుంబస మేతంగా ఆలయంలో పెద్దపల్లి



ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,వార్డ్ సభ్యులు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన టీంకు నగదు బహుమతులు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 16(జనంసాక్షి) :**
కమాన్పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో శివరాత్రి పండుగను పురస్క రించుకుని గ్రామానికి చెందిన పిడుగు రాజు,విష్ణు,రాఖీ పెగడపల్లి, ఇరుగురాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఐలవేని మల్లేష్ టోర్నమెంట్ స్పాన్సర్ గా వ్యవహరించిన నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నీలో విజేతలుగా పిడుగు రాజు కెప్టెన్ గా వ్యవహరించిన టీం అనవేన మహేష్, అనవేన రవి,కుంభం మధు, కలవేన ప్రశాంత్,ధబ్బేట శేషు, అనవేన రవి మొదటి విజేతలుగా, మరియు రాఖీ పెగడపల్లి కెప్టెన్ గా వ్యవహరించిన టీం ఇరుగురాల శ్రీధర్,రోహిత్,చక్రి, బానేశ్, అనవేన వేణు, మనోహర్,పల్లె ఈశ్వర్ రన్నరప్ విజేతలుగా నిలిచారు.టోర్నీ లో గెలుపొందిన విజేతలకు టోర్నీ స్పాన్సర్ గా వ్యవహరించిన ఐలవేన మల్లేష్ నగదు బహుమతి తో పాటు ట్రోఫీ లు అందజేయగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే టోర్నీలో పాల్గొన్న టీం సభ్యులు అందరు మరియు నిర్వాహులు ఇటువంటి టోర్నీకి స్పాన్సర్ గా వ్యవహరించి యువతను క్రీడాకారులను ప్రోత్సహించినందుకు ఐలవేన మల్లేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (జనంసాక్షి)**
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రతీ రోజూ సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని భూభారతి, రెవెన్యు సదస్సులు, ప్రజావాణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు పై చర్చించడం జరుగుతుందని తెలిపారు.ప్రజావాణి లో 32 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య వైస్ చైర్మన్ గా ముస్కాన్ నాజ్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 16(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం లో సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసిడింగ్ అధికారి పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య 21వార్ వార్డు నుండి గెలుపొందిన



నూగిళ్ల మల్లయ్య చైర్మన్ గా,36 వ వార్డులో గెలుపొందిన ముస్కాన్ నాజ్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని ప్రకటించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో గెలుపొందిన వార్డు కౌన్సిలర్ లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్,కిరణ్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్ మరియు టీ ఓ టి కృష్ణ రెడ్డి ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### సిరిసిల్ల మున్సిపల్ పీఠంపై

## కొలువుదీరిన బిఆర్ఎస్ పార్టీ

### చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి,వైస్ చైర్మన్ దార్ల సందీప్

ఎన్నికైన చైర్మన్ జిందం కళ చక్రపాణి మరియు వైస్ చైర్మన్ దార్ల సందీప్ లకు ఎన్నికల అధికారి సిరిసిల్ల ఆర్డిఓ సిహెచ్ వెంకటేశ్వర్లు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ.. సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల పట్టణ ప్రజలు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని మరోసారి కౌన్సిలర్ అభ్యర్థిగా తర్వాత మున్సిపల్ చైర్మన్ గా అవకాశం ఇచ్చిన సిరిసిల్ల ప్రజలకు ఎమ్మెల్యే కేటీ రామారావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## పెంచికల్ పేట్‌లో నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

**మంథని, (జనంసాక్షి) :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో నిర్వహించిన నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగి విజయవంతం గా ముగిసింది. రాత్రి వేళ వెలుగుల మధ్య సాగిన ఈ పోటీల్లో క్రీడాకారుల అద్భుత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రతి మ్యాచ్ హోరాహోరీగా సాగగా,గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసింది. ఈ టోర్నమెంట్‌కు ప్రధాన ప్రాయోజకుడిగా వ్యవహరించి క్రీడలను ప్రోత్సహించిన అయిలవేని మల్లేష్‌కు



నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పోటీలను క్రమశిక్షణతో నిర్వహించిన రాజు,రాకేష్,శ్రీధర్, విష్ణు లు అభినందనలు అందుకున్నారు. వారి సమన్వయంతో టోర్నమెంట్ స జావుగా కొనసాగింది. పోటీల్లో పాల్గొన్న జట్లు సమానంగా ప్రతిభ చాటాయి. చివరికి పిడుగు రాజు జట్టు అద్భుత ఆటతీరుతో విజేతగా నిలిచి ప్రథమ స్థానం దక్కించుకుంది.పెగడపల్లి రాకేష్ జట్టు చివరి వరకు పోరాడి రన్నరప్‌గా నిలిచింది.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మహాశివరాత్రి సందర్భంగా క్రీడా ఉత్సవంగా నిలిచిన ఈ టోర్నమెంట్ గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.